RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

గురువారం 23 జూలై 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 322 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



## విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారు

- ప్రతిపక్షాలపై రాజ్‌నాథ్ సింగ్ ఫైర్
- యువతను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారన్న రక్షణ మంత్రి
- యువతకు అన్యాయం జరగనివ్వబోమని రాజ్‌నాథ్ భరోసా
- విద్యార్థులు, యువత సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని హామీ
- చర్చ జరగాల్సిన వేదిక పార్లమెంటేనని వ్యాఖ్య
- ప్రతిపక్షాలు తమ అభిప్రాయాలను వీధుల్లో కాకుండా సభలో వెల్లడించాలని హితవు

## విద్యార్థుల నిరసనలు ఉధృతం

- నీట్ పేపర్ లీక్‌పై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు
- జంతర్‌మంతర్ వద్ద నిరసనలు హింసాత్మకం.. పోలీసులు, విద్యార్థుల మధ్య ఘర్షణలు
- పాట్నాలో విద్యార్థులపై టియర్ గ్యాస్, వాటర్ క్యానన్లు
- బీహార్‌లో విద్యార్థులపై లాఠీ చార్జి
- దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో విదార్థి సంఘాలు, విపక్షాలు ఆందోళనలు




## నీట్‌పై చర్చకు సిద్ధం



- రాజకీయ ప్రయోజనాల కోసం విద్యార్థుల భవిష్యత్‌తో ఆడుకోవద్దు
- గతంలో కాంగ్రెస్, యూపీఏ హయాంలో ఎన్నో రాష్ట్రాల్లో పేపర్లు లీక్ జరిగాయన్న నడ్డా
- బంగాల్, కర్ణాటకలోనూ ప్రశ్నపత్రాలు లీక్ అయ్యాయని వ్యాఖ్య

# ప్రతి పేదవాడికి మంచి చేసేందుకు కృషి

- బీజేపీ, బీఆర్ఎస్‌లు చేసిన తప్పులను ప్రశ్నిస్తున్నందుకే తనపై కుట్ర
- ఓటరు జాబితాలో పేరు లేకపోతే ప్రభుత్వ పథకాలు రావు
- కొడంగల్‌లో 78 శాతం మాత్రమే ఎస్ఐఆర్‌లో నమోదు
- వచ్చే ఎన్నికల్లో ఓటు వేసే వారి జాబితా ఇప్పుడే నిర్ణయం అవుతోంది
- సర్‌పై కొడంగల్‌లో బీఎల్వోల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి
- బీజేపీ, బీఆర్ఎస్ వాళ్లు కలిసి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఓట్లు తొలగిస్తున్నారు.



**హైదరాబాద్**

బీజేపీ, బీఆర్ఎస్‌లు చేసిన తప్పులను ప్రశ్నిస్తున్నందుకే తనపై కుట్ర చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆ రెండు పార్టీలు వేరు కావొచ్చు కానీ, వాళ్ల లక్ష్యం మాత్రం ఒక్కటేనని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో ఓటరు జాబితా సమగ్ర సవరణపై బీఎల్‌ఏలతో నిర్వహించిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ప్రతి పేదవాడికి మంచి చేసేందుకు కృషి చేస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి, ఈక్రమంలో రోజుకు 18 గంటలు పనిచేసినా సమయం సరిపోవట్లేదన్నారు. కొడంగల్‌లో నేరుగా ఎదుర్కోలేక తనను దెబ్బతీసేందుకు కాంగ్రెస్‌కు ఓట్లు వేసిన వాళ్ల ఓట్లు తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కొడంగల్‌లో దెబ్బతీస్తే రాష్ట్ర స్థాయికి రాలేడు అని ఆలోచిస్తున్నారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు 90 శాతం కాంగ్రెస్‌కు - మిగతా3లో

## అర్బన్ ఇందిరమ్మ ఇళ్లకు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిందే

- గాంధీభవన్ ప్రజలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖాముఖి
- సమస్యలను నేరుగా మంత్రి దృష్టికి తీసుకొచ్చిన బాధితులు
- ఇందిరమ్మ ఇండ్ల కోసం మరోసారి దరఖాస్తు చేసుకోవాల్సిందేనని స్పష్టం



**హైదరాబాద్**

హైదరాబాద్ క్యూర్ పరిధిలో లక్ష ఇళ్లు నిర్మించి ఇవ్వనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రస్తుతం 16 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించిన మంత్రి గతంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారు కూడా మరోసారి దరఖాస్తు చేసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. మీ సేవ కేంద్రాలు, వాట్సాప్, అధికారిక వెబ్‌సైట్ ద్వారా తిరిగి దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. కొత్త - మిగతా3లో



### అదనపు ధాన్యం కొనుగోలు చేసేందుకు

# గ్రీన్‌సిగ్నల్

- రబీకి సంబంధించి అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు
- మట్టుత్తం 43 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు నిర్ణయం
- కేంద్రానికి కిషన్‌రెడ్డి, సంజయ్ కృతజ్ఞతలు

**హైదరాబాద్**

తెలంగాణ నుంచి మరింత ధాన్యం సేకరణకు కేంద్రప్రభుత్వం పచ్చజెండా ఊపింది. రబీ సీజన్‌కు సంబంధించి అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నులు బియ్యం రూపంలో కొనుగోలు చేసేందుకు ఆమోదం తెలిపింది. సవరించిన వరి కొనుగోలు అంచనా ప్రకారం బియ్యం రూపంలో 43 లక్షల - మిగతా3లో

## కాంగ్రెస్ చలో లోక్‌భవన్

# ఉద్రిక్తత

- పీసీసీ చీఫ్, మంత్రుల అరెస్ట్
- రాహుల్‌గాంధీ, విపక్షనేతల అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ చలో లోక్‌భవన్
- నెక్లెస్‌రోడ్ నుంచి లోక్‌భవన్ వరకు ర్యాలీ
- మంత్రులు, కాంగ్రెస్ నేతలను అరెస్టు చేసిన పోలీసులు



**హైదరాబాద్**

దిల్లీలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టును నిరసిస్తూ హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "చలో లోక్‌భవన్" ర్యాలీ స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్‌భవన్ వరకు చేపట్టిన ర్యాలీని లోక్‌భవన్ సమీపంలో పోలీసులు మధ్యలోనే అడ్డుకుని కాంగ్రెస్ ముఖ్య నాయకులను అదుపులోకి తీసుకున్నారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేసి లోక్‌భవన్ పరిసరాలను పూర్తిగా పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. దిల్లీలో నిన్న రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతల అరెస్టుకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ నిరసన కార్యక్రమాలు చేపట్టింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు - మిగతా3లో




## 10 ఏళ్లలో 152 పేపర్ లీక్‌లు.. ఒక్కరికీ శిక్ష లేదు

- 7.5 కోట్ల విద్యార్థులు ప్రభావితమయ్యారని వ్యాఖ్య
- ఒక్క కేసులోనూ శిక్ష పడలేదని విమర్శ
- విద్యార్థుల డిమాండ్లు సమంజసమేనంటూ మద్దతు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్
- ప్రధాని క్షమాపణ చెప్పాలని రాహుల్ పట్టు

# రాజ్ బహదూర్ గౌరు 108 జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు రాజ్ బహదూర్ గౌరు గారి 108 జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శు భాభివందనాలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ఈరోజు రాజ్ బహదూర్ గౌడ్ ఒక స్వాతంత్ర సమరయోధుడు మరియు కార్మిక సంఘ నాయకుడు ఆయన కామ్రేడ్స్ అసోసియేషన్ మరియు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాలో చురుకుగా ఉండేవారు మరియు పూర్వపు హైదరాబాదు రాష్ట్ర నిజాంకు వ్యతిరేకంగా జరిగిన 1946 మరియు 47 తెలంగాణ తిరుగుబాటులో ముందుండి నడిపించారు ఆయన ఏఐటియుసి అనుబంధం ఆల్ హైదరాబాద్ ట్రైన్ యూనియన్ కౌన్సిల్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు దీనికి మకుదుమ్ మొహినుద్దీన్ అధ్యక్షుడుగా ఉన్నారు ఆయన జైలులో ఉండగానే 1952లో రాజ్యసభకు ఎన్నికయ్యాడు ప్రారంభ జీవితం మరియు విద్య గౌరు 1918 జులై 21 రోజున హైదరాబాదులో జన్మించినారు ఆయన ఉస్మానియా మెడికల్ కాలేజీ నుండి ఎంబీబీఎస్ పూర్తి చేశారు తన కాలంలో బోధన మాధ్యమం అయిన ఉర్దూలో అనర్గళంగా మాట్లాడగల నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఉస్మానియా మెడికల్ కాలేజీ నుండి వైద్య పట్టా పొందారు ఆయన తన విద్యార్థి జీవితంలోని స్వాతంత్ర పోరాటంలో చేరారు రాజకీయ క్రియాశీలత మరియు తెలంగాణ సాయుధ పోరాటం వైద్యం నుండి విప్లవం వరకు గౌరు 2 పర్యాయాలు రాజ్యసభకు ఎన్నికైన సభ్యుడు విలీనం తర్వాత హైదరాబాదులో నెలకొన్న గందరగోళ సంవత్సరాలలో సిపిఐ నగర కార్యదర్శిగా పనిచేసిన ఆయన 1978లో సిపిఐ కేంద్ర కార్యనిర్వాహక కమిటీ సిఇసి కి ఎన్నికయ్యాడు ఆయన ఒక ప్రముఖ కార్మిక సంఘ నాయకుడు భారతదేశంలో ఉర్దూ భాష అభివృద్ధికి కృషిచేసిన గౌరు చాలా కాలం పాటు ఆల్ ఇండియా అంజుమన్ తారకి ఏ ఉర్దూకు అధ్యక్షుడిగా ఉన్నారు ఆయన అనేక ఉర్దూ పుస్తకాలను రచించారు ఆయన ఆత్మకథలతోపాటు రాండం రైటింగ్స్ అనే ఆంగ్ల వ్యాసాల సంకనాలని కూడా ఆంగ్లంలో ప్రచురించాడు అక్టోబర్ సోషలిస్టు విప్లవం నుండి ప్రేరణ పొంది బలమైన సామాజిక న్యాయస్ఫూర్తితో గౌరు ప్రఖ్యాత ఉర్దూ కవి మరియు విప్లవకారుడైన మగ్దూం మొహినుద్దీన్ తో కలిసి కామ్రేడ్స్ అసోసియేషన్ లో చేరారు ఆయన రైల్వేలు రోడ్డు రవాణా మిల్లులు బొగ్గు గనులు వంటి వివిధ రంగాలలో కార్మిక సంఘాలను ఏర్పాటు చేయడంలో చురుకుగా పాల్గొన్నారు ఉద్యోగుల సంఘం సింగరేణి కొరియర్ ఈస్ యూనియన్ వంటి ఈ సంఘాలు ఆయన నాయకత్వంలో నిజాం అధికారాన్ని సవాలు చేస్తూ కార్మికులకు సాధికారత కల్పిస్తూ ఎదిగాయి నిజాం యొక్క నిరంకుశ భూస్వామ్య పాలనకు వ్యతిరేకంగా జరిగిన రైతాంగ తిరుగుబాటు అయిన తెలంగాణ సాయుధ పోరాటంలో 1946 నుండి 1948 వరకు గౌరు కీలక పాత్ర పోషించాడు నిజాం మరియు భారత ప్రభుత్వం మధ్య కుదిరిన యధాతత ఒప్పందం ప్రజల సమస్యలను పరిష్కరించడం లేదని భావించి ఆయన దానిని తిరస్కరించారు ఆయన సాయుధ పోరాటానికి చురుకుగా మద్దతు కూడగట్టారు దీని ఫలితంగా ఆయన పలుమార్లు అరెస్టు చేయబడి జైలు పాలయ్యాడు కష్టాలను ఎదుర్కొన్నప్పటికీ ఆశయం పట్ల ఆయన అంకిత భావం చెక్కుచెదరలేదు రాజకీయ జీవితం మరియు ప్రజాసేవ ఆయన నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నారు నిజాం రాష్ట్రంలో తొలి కార్మిక సంఘాలను నిర్మించారు మరియు తెలంగాణ సాయుధ పోరాట వీరులైన కామ్రేడ్ రావి నారాయణరెడ్డి మకుదుం మొయినుద్దీన్ లకు సన్నిహిత సహచరుడు నిజాం రాష్ట్రాన్ని భారతదేశంలో విలీనం చేయడం కోసం ఆయన హైదరాబాద్ పై త్రివర్ణ పతాకం రెపరెపలాడాలి అని ప్రసిద్ధ పుస్తకాన్ని రచించాడు హైదరాబాద్ భారత యూనియన్ లో విలీనమైన తర్వాత డాక్టర్ గౌరు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా సిపిఐ సభ్యునిగా తన రాజకీయ క్రియాశీలతను కొనసాగించాడు ఆయన ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య కు మరియు రాష్ట్ర ఏఐటియుసి కి అధ్యక్షుడిగా పనిచేశాడు ఆయన నాయకత్వానికి సంప్రదింపుల నైపుణ్యాలకు ఎంతో గౌరవం పొందాడు 1952లో తెలంగాణ ఉద్యమంలో తన పాత్రకు గాను ఇంకా జైలులో ఉండగానే ఆయన భారత పార్లమెంటు ఎగువ సభ అయిన రాజ్యసభకు ఎన్నికయ్యాడు ఆ తరువాత పూర్తి కాలానికి తిరిగి ఎన్నికై తన ప్రసంగాలలో రాజకీయ ఖైదీల విడుదల మరియు భూ సంస్కరణల కోసం చురుకుగా వాదించాడు రాజకీయాలకు అతీతంగా గౌరు రాజకీయ రంగానికి అతీతంగా ఎదిగిన ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి ఆయన ఒక నేర్పరి అయినా వక్త తరచుగా హాస్యం మరియు చమత్కారంతో ప్రేక్షకులను ఆకట్టుకునేవారు ఆయన సమకాలిక రాజకీయ సమస్యలు మరియు కార్మికుల హక్కులపై అనేక వ్యాసాలు రచనలు చేసిన ఒక గొప్ప రచయిత కూడా ఆయన రచించిన హైదరాబాద్ పై త్రివర్ణ పతాకం రెపరెపలాడుతుంది అనే పుస్తకం తెలంగాణ ఉద్యమం సమయంలో ఎంతో స్ఫూర్తినిచ్చింది ఆయన తన జీవితాంతం ఉర్దూ సాహిత్యం పట్ల అమితమైన అభిరుచిని కలిగి ఉన్నారు గౌరు 75 ఏళ్ల




వయసులో పదవీ విరమణ చేసే వరకు రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నారు అయినప్పటికీ ఆయన తన చిక్కడపల్లి పరిసరాల్లో నిరాడంబరంగా జీవిస్తూ సామాన్య ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేవారు ఆయన విద్య సంస్థలకు ఇతర సత్కారాలకు విరాళాలు ఇస్తూనే ఉన్నారు 2011లో ఆయన మరణించిన తర్వాత కూడా ప్రజాశక్తి ఆయనకున్న నిబద్ధత కొనసాగింది ఎందుకంటే పరిశోధన ప్రయోజనాల కోసం తన శరీరాన్ని ఉస్మానియా మెడికల్ కాలేజీకి వీలునామాగా రాశాడు అనుభవ ఆజ్ఞుడైన స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ సాయుధ పోరాట వీరుడు మరియు కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ గౌరు 7 అక్టోబర్ 2011 రోజున హైదరాబాద్లో మరణించారు ఆయన వయసు 93 సంవత్సరాలు ఈరోజు రాజ్ బహదూర్ గౌరు గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు శు భాభివందనాలు తెలుపుతూ సంతాపం ప్రకటిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ కోర్ కమిటీ సభ్యులు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవ కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

## ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి

: నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల



**నిర్మల్ జిల్లా, మహాన్ న్యూస్, శ్రీనివాస్ ముధోల్ నియోజకవర్గం జులై 22** నిర్మల్ జిల్లా తానూరు మండలం తానూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేపట్టిన నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల . తదనంతరం తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవంకార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. వనమహోత్సవం సందర్భంగా తానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో స్కూల్ విద్యార్థులతో మొక్కలు నాటిన యస్పి జానకి షర్మిల.ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక్కొక్క మొక్క నాటడం వలన ప్రకృతినీ కాపాడుకోవచ్చు అని వారు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముధోల్ సీఐ రవీందర్ నాయక్ , తానూరు ఎస్.ఐ షేక్ జుబేర్ గారు మరియు తానూరు సెక్రటరీ, తానూరు సర్పంచ్ జాదవ్ సుగంధ,విద్యార్థులు మరియు తానూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని వినతి



**సిద్దిపేట, మహాన్ న్యూస్, జులై, 22:** సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్‌ను ఈఎస్ఐ అధికారులు, సిబ్బంది బృందం కోరింది. ఈ రోజు మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసిన వారు, జిల్లాలో సుమారు 11 వేల మంది ఈఎస్ఐ లబ్ధిదారులు ఉన్నారని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఈ లబ్ధిదారులకు కార్పొరేట్ వైద్యం అందుబాటులో లేకపోవడంతో, ప్రస్తుతం హైదరాబాద్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని వారు వివరించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోనే ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేస్తే వేలాది కుటుంబాలకు వైద్య సేవలు సులభంగా అందుతాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

వారి వినతిపై స్పందించిన మంత్రి గడ్డం వివేక్ ఫైల్‌పై సంతకం చేసి, త్వరలోనే ఈఎస్ఐ ఆసుపత్రి ప్రారంభం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ సివిల్ అసిస్టెంట్ సర్జన్ డా. బాలకిశన్, ఈఎస్ఐ జాయింట్ డైరెక్టర్ పద్మా, పారామెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ తలారి ప్రవీణ్ కుమార్, ఈఎస్ఐ ఫార్మాసిస్ట్ సంతోష్ కుమార్, ప్రణయ్, తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాకలో అంబులెన్సుల ఆకస్మిక తనిఖీ



**దుబ్బాక,మహాన్ న్యూస్,జులై 22:** సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక మండల కేంద్రంలో 108, 102, 1962 అంబులెన్సులను జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ యాదవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు, మెడికల్ ఎక్విప్‌మెంట్లు, స్టాక్, వర్కింగ్ కండిషన్‌ను పరిశీలించి అవసరమైన సూచనలు ఇచ్చారు.వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, కేసు వచ్చిన వెంటనే 30 సెకన్లలోపు అంబులెన్స్ స్టార్ట్ చేసి బయలుదేరి ప్రథమ చికిత్స అందించి సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని ఆయన సూచించారు. అత్యాధునిక టెక్నాలజీని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకుంటూ మెరుగైన సేవలు అందించాలని, డ్యూటీలో లోపాలు ఉంటే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ టెక్నీషియన్లు ఎల్లప్ప, నవీన్, 196 నాగరాజు, పైలెట్లు రాజిరెడ్డి, ఎల్లం, ప్రవీణ్ పాల్గొన్నారు.

## దేశ రాజధాని ఢిల్లీలో యువతపై జరిగిన దారుణ ఘటనను నిరసిస్తూ వినూత్న నిరసన

యువతపై దాడులను అరికట్టాలని సాజీద్ విజ్ఞప్తి



**షాద్ నగర్ మహాన్ న్యూస్ జులై 22:** దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ లో మహిళలపై, యువతపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, కేశంపేట మండలం సంతాపూర్ గ్రామానికి చెందిన సాజీద్ (బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ అభిమాని) సంతాపూర్ గ్రామం నుండి కేశంపేట వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం కేశంపేటలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రాన్ని సమర్పించి, మహిళల, యువత భద్రతకు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సాజీద్ మాట్లాడుతూ, తమ నాయకుడు రవీందర్ యాదవ్ సమాజంలో జరిగే ప్రతి అన్యాయంపై ప్రజల తరపున పోరాడినట్లే, తాము కూడా సామాజిక సమస్యలపై స్పందిస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తామని తెలిపారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దేశ యువత పై దాడి చేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు కిరణ్, అనిల్, ప్రశాంత్, గణేష్, జనార్ధన్, కార్తీక్, సందీప్, బైకని శేఖర్, దశరథ్, ప్రమోద్ కుమార్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాహుల్ గాంధీని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన ఘటనను నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి నిరసన కార్యక్రమము చేపట్టారు.



**మహాన్ న్యూస్ జులై 22 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** ఢిల్లీలో ప్రధానమంత్రి ముట్టడి సందర్భంగా ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన ఘటనలను నిరసిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు ఈరోజు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో షాపు నగర్ నుండి కుత్బుల్లాపూర్ సర్కిల్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజా సామ్య విలువలను పరిరక్షించాలని ప్రతిపక్ష నాయకుల పై అనవసర చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు అలాగే నీట్ పేపర్ లీకేజీ కారణంగా వేలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకముగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాలు మరియు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న కార్యకర్తలకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే శ్రీ కెపి వివేకానంద బి ఆర్ ఎస్.



**మహాన్ న్యూస్ జులై 22 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ బి ఆర్ ఎస్ నాయకులు ఎల్ఐసి రాజు మరియు చిప్ప రమేష్ అనారోగ్యంతో ఉన్నారని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ కెపి వివేకానంద గారు పార్టీ నాయకులైన మహమ్మద్ రఫీ తో కలిసి అనారోగ్య బాధితులను పరామర్శించి వారికి వారి కుటుంబానికి ఎల్లప్పుడు మేము అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాంబయ్య ఉప్పలయ్య సాగ్రాత లక్ష్మణ్ చందు శ్రీధర్ ప్రభాకర్ జహంగీర్ బాలు నేత యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మేడిపల్లి డివిజన్ పరిధిలోని పర్వతపురం గ్రామపంచాయతీలో 520 నుండి 526 బూత్‌ల వరకు నిర్వహిస్తున్న సమగ్ర ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పరిశీలించారు.



ఈ సందర్భంగా బూత్‌ల వద్ద జరుగుతున్న ఎన్యూమరేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్కుల పనితీరు, ఓటర్లకు అందుతున్న సేవలను సమీక్షించారు. కార్యక్రమం మరింత సమర్థవంతంగా నిర్వహించి, అర్హులైన ప్రతి ఓటరు వివరాలు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. అలాగే ప్రజలు సమగ్ర ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ వివరాలను సరిచూసుకుని ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఓటు విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అందరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ముదిగొండ రమేష్, యాసారం నాగేష్, సుదర్శన్ రెడ్డి,ఉదయ్ రాజ్ గౌడ్,కృష్ణ,అజయ్ రెడ్డి,సాయిరాం గౌడ్, బద్దం సాయిరాం రెడ్డి, నటరాజ్, ప్రణయ్, ∽విజ శ్యామ్ సుందర్ రావ్ గారు , ∽ా శ్రీనివాస్ రెడ్డి గారు,శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ గారు మరియు దీూ, దీూాలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్ నివాసం నందు ఎస్ ఐ ఆర్ ఓటర్ మ్యాపింగ్ అవగాహన సదస్సు ముఖ్య నాయకులతో.




**మహాన్ న్యూస్ జులై 22 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థలో బలోపేతానికి పునాది లాంటిది అని అధ్యక్షత వహించిన మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్ నివాసంలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సర్ ఓటర్ మ్యాపింగ్ కార్యక్రమము లక్ష్యాలు అమలు విధానము పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలు బూత్ సాయి కార్యక్రమాలపై నాయకులలో సమగ్రముగా అవగాహన కల్పించారు పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ప్రతి కార్యకర్త ప్రజలకు చేరువై బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు బిఎల్ఓ లతో సమన్వయం పరుచుకుంటూ నూతన ఓట్లను నమోదు చేయుటతోపాటు నకిలీ ఓట్ల తొలగింపునకు కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

మహాన్ న్యూస్

# వి ఎస్ అచ్చుతానంద వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్


ఈరోజు స్వర్గస్తులు వివిస్ అచ్యుతానందన్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం వీరి అసలు పేరు వెల్లిక్కా కత్తు శంకరన్ అచ్యుత నందన్ 1923 అక్టోబర్ 20 జననము మరణము 21 జులై 20 25 అతను 2006 నుండి 2011 వరకు గల మధ్యకాలంలో కేరళ ముఖ్యమంత్రిగా పనిచేశాడు అతను భారతీయ కమ్యూనిస్టు రాజకీయ నాయకుడు అతను 2016 నుండి 2021 వరకు రాష్ట్ర క్యాబినెట్ హోదాతో కేరళ పరిపాలన సంస్కరణల చైర్మన్గా పనిచేశాడు 11వ కీర్తన ముఖ్యమంత్రి పదవి కాలం 2006 మే 18 నుండి 2011 మే 14 వరకు కేరళ పరిపాలన సంస్కరణల కమిషన్ నాలుగవ చైర్మన్ పదవి కాలం 2016 ఆగస్టు 3 నుండి 2021 జనవరి 30 వరకు వ్యక్తిగత వివరాలు 1923 అక్టోబర్ 20 అలిపి ట్రావెన్కోర్ బ్రిటిష్ భారతదేశం ప్రస్తుతం మరణం 20 25 జూలై 21 వయస్సు 101 సంవత్సరములు రాజకీయ పార్టీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మార్క్సిస్ట్ నివాసం ఉన్నస్త్ర నార్త్ తిరువనంతపురం కేరళ రాజకీయ జీవితం అచ్యుతానందన్ కేరళ రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడిగా మూడుసార్లు ఉన్నాడు అతను 1985 నుండి 2009 జూలై వరకు సిపిఐ ఎం పోలిట్ బ్యూరో సభ్యునిగా ఉన్నారు అతను సైదాంతిక వైఖరి కారణంగా పార్టీ కేంద్ర కమిటీకి తిరిగి వచ్చాడు అచ్యుతానందం ముఖ్యమంత్రి హోదాలో వివిధ చర్యలను ప్రారంభించాడు ఇందులో అక్రమంగా ఆక్రమించబడిన ఎకరాల ఎకరాల భూమిని మున్నార్లు కూల్చివేత డ్రైవ్ కొచ్చి ఎంజీ రోడ్డులో కూల్చివేత డ్రైవ్ రహదారిని చాలా కాలంగా కోల్పోయిన భుజాన్ని తిరిగి పొందడం వ్యతిరేక పైరసీ డ్రైవ్ల ఉన్నవి సినిమా పైరసీ రాష్ట్రంలో లాటరీ మాఫియా పై ఆయన పోరాటం అవినీతి ఆరోపణలపై మాజీ మంత్రి ఆర్ బాలకృష్ణ పెళ్ల ఈ ని దోషిగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించాడు ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వ విద్యా వ్యవస్థలో ఉచిత సాఫ్ట్వేర్ ను స్వీకరించడంలో అచ్యుతానందన్ కూడా ముందు ఉన్నారు అచ్యుతానందన్ కమ్యూనిస్టు పార్టీల నుంచి ముఖ్యమంత్రిగా పనిచేసిన కొంతమందిలో ఒకరు 2006 నుండి 2011 వరకు కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేశాడు తర్వాత కేరళ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ నాయకుడైన ఉమెన్ చాందీ ఎన్నికయ్యాడు అచ్యుతానందన్ ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్నాడు మరణం అచ్యుతానందన్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ 2025 జూన్ 23న గుండె పోటు రావడంతో తిరువనంతపురం లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం క్షీణించడంతో 2025 జూలై 21న 101 ఏళ్ల వయసులో మరణించినాడు మరియు సంపూర్ణ ఆయుష్షుతో మరణించిన అచ్యుతానందం గారికి ఘన నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య




కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరంల

# ఉమాశంకర్ జోషి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు స్వర్గస్తులు ఉమాశంకర్ జితేలాల్ జోషి గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం వీరి జననము 21 జులై 1911 రోజున జన్మించినాడు మరణము 19 డిసెంబర్ 1988 కవి పండితులు రచయిత గుజరాతి సాహిత్యానికి అతని రచనల ద్వారా చేసిన సేవకు గుర్తింపుగా 1967లో జ్ఞానపీఠ పురస్కారం అందుకున్నాడు జనన స్థలము 21 జులై 1911 భగ్మ షబార్ కాండ బొంబాయి ప్రెసి డెన్సి బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము 19 డిసెంబర్ 1988 వయస్సు 77 సంవత్సరంలో మరణ స్థలము బొంబాయి మహారాష్ట్ర భారతదేశం కలం పేరు వాసుకి శ్రవణ్ వృత్తి కవి నవల కారుడు కథా రచయిత జాతీయతా భారతదేశం పూర్వ విద్యార్థి గుజరాత్ కళాశాల ఎల్ఫిన్ స్టోన్ కళాశాల కాలవ్యవధి గాంధీ యుగం ప్రసిద్ధి పురస్కారాలు రంజిత్ రామ్ సువర్ణ చంద్రక 1939, నర్మదా సువర్ణ చంద్రిక 1943, ఉమా స్నేహ రష్మీ బహుమతి 1963 మరియు 1964 మరియు 1965, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం 1973 జ్ఞానపీఠ పురస్కారం జీవిత చరిత్ర బాల్యం ఉమాశంకర్ జోషి నీటి గుజరాత్ రాష్ట్రంలోని ఆరవల్లి జిల్లాలో బిలోడ తాలూకాలోని బ మున గ్రామంలో అప్పట్లో బ్రిటిష్ ఇండియాలోని బొంబాయి ప్రెసి డెన్సీలో భాగంగా ఉండేది 1911 జూలై 21 రోజున జన్మించినాడు అతని తండ్రి జీతాలాల్ కమల్ జి చిన్న జాగిర్లలో కర్బరి ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా పనిచేసేవాడు జోషికి 8 మంది తోబుట్టువులు ఆరుగురు సోదరులు ఇద్దరు సోదరీమణులు ఉమాశంకర్ జోషి తన బాల్యం గడిచిన ఈ ప్రాంతంలోని కొండకోనలతో కూడిన అందమైన పరిసరాలు పల్లెల్లోని సాంఘిక జీవితం అక్కడ జరిగే పండుగలు సంతలు వంటివి రచనలు చేయడానికి ప్రేరణగా నిలిచాయి 1916లో భాన్నా లోని ప్రాథమిక పాఠశాలలో అతను విద్య అభ్యాసం ప్రారంభించాడు 1921లో అతని విద్యాభ్యాసం ఇదార్ పట్టణానికి మారింది అక్కడ ఆ ఏడు ఏడు నాలుగు వ తరగతి పూర్తి చేసుకున్నాడు ఇతరులని ప్రతాప్ హై స్కూల్ అని ఆంగ్లో వీరనాక్యులర్ పాఠశాలలో 27 వరకు అతని విద్యాభ్యాసం కొనసాగింది 1927లో అహ్మదాబాద్ నగరంలోని ప్రో ప్రై ట రి స్కూల్లో మాట్రిక్యులేషన్ చదివాడు 1928 నుంచి 1930 వరకు లోనే ఉన్న గుజరాత్ కళాశాలలో చదువుకున్నాడు ముంబైలోని ఎఫిన్స్టోన్ కళాశాలలో చేరి బి ఏ ఆర్థిక శాస్త్రం చరిత్ర రెండవ శ్రేణిలో పాస్ అయ్యాడు తరువాత గుజరాతి సంస్కృతం ప్రధాన అంశాలుగా ముంబై విశ్వవిద్యాలయంలో చదివి తొలి శ్రేణిలో పాసయ్యాడు జాతీయ ఉద్యమం జోషి గాంధీ నేతృత్వంలోని జాతీయ ఉద్యమంలో పనిచేశాడు 1929 జనవరిలో ప్రారంభమైన గుజరాత్ కళాశాల విద్యార్థుల 34 రోజుల సమ్మెలో పాల్గొన్నాడు ఏప్రిల్ 19 30 విరాంగం ఆశ్రమంలో సత్యాగ్రహి తాగా చేరాడు నవంబర్ నుంచి 14 వారాలపాటు ప్రభుత్వం జోషిని ఖైదీ చేసింది 1931 వరకు సబర్మతి జైలు యరవాడ టెంట్ జైలులో గడిపాడు 1931లో కరాచీ లో జరిగిన కాంగ్రెస్ జాతీయ సమావేశాలకు హాజరు అయ్యాడు జూలై నుంచి ఆరు నెలలపాటు గుజరాత్ లో ఉన్నాడు 1932లో రెండవ మారు జైలు పాలయ్యాడు ఈసారి సబర్మతి వీసాపూర్ జైల్లో 8 నెలలు గడిపాడు వ్యక్తిగత జీవితం 1934లో జోషి తండ్రి మరణించాడు 1937 మే 25 జోషికి జోష్ నాతో ముంబైలో వివాహం అయింది వారికి నందిని స్వాతి అని ఇద్దరు కుమార్తెలు తల్లి 1966లో మరణించింది 1937లో జోషి బొంబాయిలోని గూర్గీ బాయ్ హైస్కూల్లో ఉపాధ్యాయునిగా ఉద్యోగ జీవితం ప్రారంభించాడు సంపాదించాక బొంబాయి లోని సైదే నామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ లో పార్ట్ టైం లెక్చరరుగా 1939 వరకు పనిచేశాడు గుజరాత్ వేర్నాక్యులర్ సొసైటీ గుజరాత్ విద్యాసభలోని పోస్ట్ గ్రాడ్యుయేట్ రీసెర్చ్ స్టడీస్ విభాగంలో ఆచార్యునిగా నియమిత్రుడు అయ్యాడు అక్కడ 1946లో స్వచ్ఛంద ఉద్యోగ విరమణ తీసుకునేంతవరకు అక్కడే పని చేశాడు 1953లో బొంబాయి ప్రభుత్వం అతనిని గుజరాతి పాఠ్య పుస్తక కమిటీ లో సభ్యునిగా నియమించింది గుజరాత్ లోని భావనగర్ జిల్లాలోని సనోసరాలు భర్తీ శిక్షణ సంస్థ అని విద్య సంస్థలు సందర్శక బోధకుడిగా పనిచేశారు గుజరాత్ విశ్వవిద్యాలయంలో గుజరాతి సాహిత్య ఆచార్యునిగా నియమితులయ్యాడు ఆ విశ్వనిద్యాలయంలోనే భాష విభాగాధిపతిగా బాధ్యతలు స్వీకరించాడు 1956లో అమెరికా బ్రిటిష్ ఉత్సవిద్యాలయంలోని సాధారణ విద్య కార్యకలాపాలను అధ్యయనం చేయడానికి భారత ప్రభుత్వం అమెరికా ఇంగ్లాండ్ దేశాలకు పంపిన కమిటీలో ఇతను ఒకడు 1964 దక్షిణ గుజరాత్ సౌరాష్ట్ర విశ్వవిద్యాలయాల స్థాపనకు గుజరాత్ ప్రభుత్వం నియమించిన కమిటీలు జోషి సభ్యుడు ఇతను 1966 నవంబర్ 30న గుజరాత్ విశ్వవిద్యాలయానికి ఉప కులపతిగా బాధ్యతలు తీసుకున్న 970 టు నవంబర్ 17న ఉపకులపతిగానే ఉద్యోగ విరమణ పొందాడు సాహిత్య పత్రిక రంగాలు జోషి 1931లో సత్యగ్రహిగా జైలు జీవితం గడుపుతున్నప్పుడు 20 వేట తన తొలి కండకావ్యం విశ్వశాంతి రాశాడు పశ్చిమానికి గాంధీ ప్రయాణం



భారత స్వాతంత్రం కోరుతున్నది అయినా అది వారికి శాంతిని ప్రసాదిస్తుందన్న కవి విశ్వాసాన్ని ఖండకావ్యం ప్రతిబింబించి ది ఉమాశంకర్ జోషి 193 తొలి సంవత్సరాల్లో సత్యాగ్రహ పత్రికలు మారుపేరుతోనూ పేరు లేకుండానూ రచనలు చేసేవాడు 1930 నుండి 1934 మధ్యకాలంలో జాతీయోద్యమంలో తీవ్ర అభివృద్ధి పాల్గొనడంతో పాటుగా గుజరాతి కవితలు కథలు నవలలు నాటకాలు అనేకం రచించాడు 1934లో ముంబైలో బిఏ కోర్సులో కళాశాలలో చేరినాటికి జోషి రచనలు గుజరాతి వాటి పుస్తకాల్లో స్థానం సంపాదించుకునే స్థాయికి ప్రాచుర్యం పొందాడు మరణం 1988లో బొంబాయిలోని టాటా మెమోరియల్ ఆసుపత్రిలో ఖాళీయే క్యాన్సర్ సమస్య కారణంగా జోషిని చేర్చారు అతను క్యాన్సర్ కారణంగా 77 సంవత్సరాల వయసులో 1988 డిసెంబర్ 19న బొంబాయిలో మరణించినాడు ఈరోజు జోషి గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ ఓ ఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్ణాటక మనోహర్ మహేశ్వరం అందరివాడు కర్నాటిరి

# సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి మరణ వార్త తెలియగానే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన శ్రీ కొలను హనుమంత రెడ్డి.

**మహాన్ న్యూస్ జూలై 22 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** ఈరోజు భగత్ సింగ్ నగర్ లోని నారాయణరెడ్డి నివాసానికి వెళ్లిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి గారు సీనియర్ నాయకులైన మరణించిన నారాయణరెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు పార్టీ బలోపేతానికి నారాయణరెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ ఆయన అకాల మరణం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు అనంతరం నారాయణరెడ్డి కుటుంబ సభ్యులను పరమాశించి వారిని ఓదార్చారు ఈ కష్ట సమయంలో కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కొలను హనుమంత రెడ్డి భరోసా ఇచ్చారు ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు మరియు భగత్ సింగ్ నగర్ కాలనీ నివాసితులు పాల్గొని నారాయణరెడ్డి కి నివాళులు అర్పించారు.



# రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసన.. నీట్ పేపర్ లీక్‌పై ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌తో దుబ్బాక మండలంలో కాంగ్రెస్ భారీ ఆందోళన.. అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం!!



**దుబ్బాక,మహాన్ న్యూస్,జులై 22:** ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ సహా ప్రతిపక్ష నాయకుల అరెస్టును ఖండిస్తూ, నీట్ (చీజుజు) పేపర్ లీక్ వ్యవహారంపై కేంద్ర విద్యాశాఖ మంత్రి లిధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దుబ్బాక పట్టణ అధ్యక్షులు మల్లు గారి రామచంద్రారెడ్డి దుబ్బాక మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడుదురి నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కార్యకర్తలతో స్థానిక దుబ్బాక బస్టాండ్ వద్ద నిరసన తెలిపారు.అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి, ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి వైస్ చైర్మన్ బొంగరం బాల్రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్,జ్ఞుఖిఎం వైస్ చైర్మన్ కాల్వ నరేష్ కౌన్సిలర్లు ఐరేని సాయి తేజ గౌడ్, తునికి సురేష్, శ్రీరామ్ నరేందర్ సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, ఆరేపల్లి గ్రామ సర్పంచ్ చెట్టి శ్రీనివాస్, వెంకటగిరి తండా గ్రామ సర్పంచ్ రంజా, ఆత్మ కమిటీ డైరెక్టర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# ముత్తు లక్ష్మీరెడ్డి గారి వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్




ఈరోజు డాక్టర్ ముత్తు లక్ష్మీరెడ్డి గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం డాక్టర్ ముత్తు లక్ష్మీరెడ్డి సంఘసంస్కర్త విద్యావేత్త రాజకీయవేత్త స్త్రీ హక్కుల ఉద్యమ శీలి భారత దేశపు మొదటి మహిళా శాసన సభ్యురాలు జననము ముత్తు లక్ష్మీనారాయణ స్వామి 30 జూలై 1886 రోజున జన్మించినారు పుదుకొటై మద్రాసు రాష్ట్రం బ్రిటిష్ భారతదేశం ప్రస్తుతం చెన్నై మరణము 22 జూలై 1968 అప్పటికి ఆమె యొక్క వయసు 81 సంవత్సరములు జాతీయత ఇండియన్ విశ్వవిద్యాలయాలు మద్రాస్ వైద్య కళాశాల వృత్తి రచయిత్రి సమాజ సేవకురాలు రాజకీయ నాయకురాలు ప్రసిద్ధి భారతదేశపు మొట్టమొదటి శాసన సభ్యురాలు భర్త డాక్టర్ సుందర్ రెడ్డి సంతానం డాక్టర్ తైమాన వన్ తండ్రి శ్రీ నారాయణస్వామి తల్లి చంద్ర అమ్మల్ బాల్యం ముత్తు లక్ష్మీరెడ్డి 1886 జూలై 30 తేదీన పుదుక్కుట సంస్థానంలో నారాయణస్వామి చంద్ర అమ్మల్ దంపతులకు జన్మించింది ఆడపిల్లల చదువుకు ఆంక్షలు ఉన్న ఆ కాలంలోనే ముత్తు లక్ష్మీరెడ్డి 1912 వ సంవత్సరంలో మద్రాస్ వైద్య కళాశాల నుండి వైద్య పట్టా అందుకుంది సామాజిక సేవ సరోజినీ నాయుడు ప్రేరణతో ముత్తు లక్ష్మీ స్త్రీల సామాజిక ఆర్థిక రాజకీయ ఉన్నతికై పోరాడింది ఆమె సేవలను మిర్చి నాటి మద్రాస్ రాష్ట్ర ప్రభుత్వం శాసనమండలి సభ్యురాలిగా 1927లో నామినేట్ చేసింది ఆ విధంగా భారతదేశం మొట్టమొదటి మహిళా శాసన సభ్యురాలు అయింది శాసనమండలి సభ్యురాలిగా దేవదాసి విధాన రద్దు కనీస వివాహ వయస్సు పెంపు నిర్బంధ వ్యభిచారం రద్దు బాలల హక్కుల రక్షణ తదితర విషయాలపై పోరాడింది 1931 సంవత్సరపు అఖిల భారత మహిళల సదస్సుకు అధ్యక్షత వహించింది ఈ సదస్సు తరపున మహిళల ఓటు హక్కు పై పోరాడింది గాంధీ ఇచ్చిన ఉప్పు సత్యాగ్రహ పిలుపుతో శాసనసభ్యత్వానికి రాజీనామా చేసింది శ్రీధర్మ ఈమె మహిళా అభ్యుదయం కొరకు స్త్రీ ధర్మ అనే పత్రికను నడిపింది దీనిలో ఇంగ్లీషు, హిందీ తెలుగు తమిళం నాలుగు భాషలలో రచనలు ఉండేవి స్వాతంత్ర అనంతరం ప్రస్తుతం భారతదేశంలోనే అగ్రగామి క్యాన్సర్ వైద్యశాలగా వెలుగొందుతున్న అడయార్ క్యాన్సర్ వైద్యశాలను ముత్తు లక్ష్మీరెడ్డి 1954లో ప్రారంభించింది 1956లో భారత ప్రభుత్వం ఆమెను పద్మభూషణ్ బిరుదుతో సత్కరించింది ఈరోజు వీరి యొక్క వర్ధంతి సందర్భంగా వీరికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం అందరివాడు కర్నాటి


మహాన్ న్యూస్

# సిద్ధార్థ ముఖర్జీ గారి జన్మదినము సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్




సిద్ధార్థ ముఖర్జీ గారి జన్మదిన సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం సిద్ధార్థ ముఖర్జీ జననం 21 జులై 1970 భారతీయ మూలాలున్న అమెరికన్ వైద్యుడు జీవశాస్త్రవేత్త రచయిత ఆయన తొలి ప్రముఖ గ్రంథం ఆల్ మాలడిస్ ఈ బయోగ్రఫీ ఆఫ్ క్యాన్సర్ 2010 నుండి 2011లో పులి టర్ బహుమతి సామాన్య నాన్ ఫిక్షన్ ను గెలుచుకుంది అలాగే గార్డియన్ ఫస్ట్ బుక్ అవార్డును కూడా అందుకుంది ఈ గ్రంథాన్ని 2011లో టైం పత్రిక ఆల్ ఆల్ టైం 100 నోటిఫికేషన్ బుక్స్ జాబితాలో గత శతాబ్దంలో అత్యంత ప్రభావంతమైన 100 నాన్ పిక్చర్ పుస్తకాల్లో చేర్చింది ముఖర్జీ గారి జన్మస్థలము ఇతను 21 జూలై 1970 రోజున న్యూఢిల్లీ భారత దేశంలో జన్మించినాడు ప్రస్తుతం అతని వయసు 56 సంవత్సరములు రంగములు క్యాన్సర్ ఏపీ డెమియాలజీ జెనెటిక్ ఏపీ డెమియాలజి మృతి సంస్థలు కొలంబియా విశ్వవిద్యాలయం చదువుకున్న సంస్థలు స్టోన్ ఫర్ విశ్వవిద్యాలయం బిఎస్ ప్రసిద్ధి ది ఎంపరర్ ఆఫ్ ఆల్డిస్ ఈ బయోగ్రఫీ ఆఫ్ క్యాన్సర్ అన్నిటిమేట్ హిస్టరీ క్యాన్సర్ పరిశోధన ముఖ్యమైన పురస్కారాలు రోడ్స్ స్కాలర్షిప్ పులిట్జర్ బహుమతి సామాన్య నాన్ పిక్చర్ 2011 ఫస్ట్ బుక్ అవార్డు 2011 పద్మశ్రీ 2014 తరువాత ఆయన అన్ఇంటిమేట్ హిస్టరీ 2016 అనే గ్రంధాన్ని రచించాడు ఇది 2016లో ద న్యూయార్క్ టైమ్స్ ఎంపిక చేసిన 100 ఉత్తమ పుస్తకాలలో ఒకటిగా నిలిచింది అలాగే వెల్కమ్ ట్రస్ట్ ప్రైస్ రాయల్ సొసైటీ సైన్స్ బుక్స్ ప్రైస్ గానిలిచింది 2019లో ఆయనకు లో థమ్స్ ప్రైస్ ప్రధానం చేశారు భారతదేశంలో పాఠశాల విద్య పూర్తి చేసుకున్న తర్వాత ముఖర్జీ స్టాన్ఫర్డ్ విశ్వవిద్యాలయంలో జీవశాస్త్రం అభ్యసించాడు తర్వాత రోడ్స్ స్కాలర్షిప్ ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయంలో పీహెచ్డీ పొందాడు అనంతరం భిక్షవిద్యాలయంలో ఎండి పట్టా పొందాడు 2009లో ఆయన న్యూయార్క్ ప్రసిటేరియన్ హాస్పిటల్ ఒలంబియా విశ్వవిద్యాలయం మెడికల్ సెంట్రల్ లో చేరాడు 2018 నాటికి ఆయన హిమాలతాజీ అంకలాజి విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్గా పనిచేస్తున్నాడు 2011లో ప్రచురితమైన టైమ్స్ 100 ప్రభావవంతమైన వ్యక్తుల జాబితాలో కూడా ఆయన చోటు సంపాదించాడు ఆయన ద న్యూ యార్క్ పత్రికకు రచనలు చేస్తూ ఆ న్యూయార్క్ టైమ్స్ లో కాలమిస్టుగా పనిచేస్తున్నాడు ప్రజల ఆరోగ్యం పై చర్చను మార్పు చేసిన వైద్య రచయితలలో ఓలివర్ సాక్స్ అతుల్ గా వండే వంటి ఒకరుగా ఆయనను పేర్కొంటారు ఆయన పరిశోధనలు క్యాన్సర్ కణాల శరీర క్రియలు రక్త క్యాన్సర్లకు ఇమ్యునాలజికల్ థెరపీ అలాగే వెన్నుముక నిర్మాణంలో ఎముకలు కార్టిలేజ్ ఏర్పరిచే స్టెమ్ సెల్స్ కనుగొనడం వంటి అంశాలపై కేంద్రీకృతమైన ఉన్నాయి భారత ప్రభుత్వం ఆయనకు 2014లో దేశంలోని నాలుగవ అత్యున్నత పౌర పురస్కారం అయిన పద్మశ్రీని ప్రధానం చేసింది ప్రారంభ జీవితం విద్య సిద్ధార్థము కర్చి భారతదేశంలోని న్యూఢిల్లీలో ఒక బెంగాలీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు ఆయన తండ్రి శివేశ్వర్ ముఖర్జీ మిడ్సుబిషీ సమస్తలో కార్యనిర్వాహ అధికారి ఎగ్జిక్యూటివ్గా పనిచేశాడు ఆయన తల్లి చంద్రనాము కర్జి కలకత్తా ప్రస్తుతం కోల్కత్తాకు చెందిన మాజీ పాఠశాల ఉపాధ్యాయురాలు ఆయన ఢిల్లీలోని సెయింట్ కొలంబాస్ స్కూల్లో చదువుకున్నాడు అక్కడ 1989లో పాఠశాల అందించి అత్యున్నత పురస్కారం అయిన సోర్ట్ ఆఫ్ గెలుచుకున్నారు తరువాత ఆయన స్టోన్ ఫర్ విశ్వవిద్యాలయంలో జీవశాస్త్రంలో ప్రధాన విద్యార్థిగా చదువుతూ నోబెల్ బహుమతి గ్రహీత పాల్ పెరుగు ప్రయోగశాలలో పనిచేశారు అక్కడ క్యాన్సర్ కణాల ప్రవర్తనను మార్చే సెల్యులార్ జీన్లను నిర్వహించే పరిశోధన చేశాడు ఆయన పై బీటా కప్ప సంఘంలో సభ్యత్వం పొందాడు అనంతరం 1993లో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ బిఎస్ పట్టా పొందాడు ముఖర్జీ తరువాత రోడ్స్ స్కాలర్షిప్ పొందుతూ ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయంలోని మాగ్నెల్స్ కాలేజీల్లో డాక్టరోలు పరిశోధన చేశాడు అక్కడ ఆయన వైరల్ ఆంటీ జనుల ద్వారా రోగనిరోధక వ్యవస్థ సక్రియత జరిగే విధానాన్ని అధ్యయనం చేశాడు అండ్ ప్రజెంటేషన్ ఆఫ్ వైరల్ ఆంటీ జెంట్స్ అనే శీర్షికతో చేసిన తన థిస్ ఇస్ కు 1997లో ఆయనకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టా లభించింది ఆ తరువాత ఆయన హార్వర్డ్ మెడికల్ స్కూల్లో చదివి 2000 లో డాక్టర్ ఆఫ్ మెడిసిన్ ఎండి పట్టా పొందారు 2000 నుండి 2003 వరకు ఆయన మసాజ్ సెక్స్ జనరల్ హాస్పిటల్లో అంతర్గత వైద్యంలో రెసిడెంట్ వైద్యుడిగా పనిచేశాడు 2003 నుండి 2006 వరకు ఆయన హిమాటాలాజి అంకలాజీలో ఫెలో గా దాన ఫర్బర్స్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్లో హార్వర్డ్ మెడికల్ స్కూల్ ఆధ్వర్యంలో బోస్టన్ మసాజ్ సెట్స్ లో శిక్షణ పొందాడు వృత్తి జీవితం 2009లో ముఖర్జీ కొలంబియా విశ్వవిద్యాలయం మెడికల్ సెంటర్లోని మెడిసిన్ విభాగంలో హిమాటాలాజి ఆంకాలజీ విభాగంలో సహాయ ప్రొఫెసర్ గా అధ్యాపక బృందంలో చేశారు ఈ మెడికల్ సెంటర్ న్యూయార్క్ నగరంలోని న్యూయార్క్యూటేరియన్ హాస్పిటల్కు అనుబంధంగా ఉంది అంతకుముందు ఆయన హార్వర్డ్ స్టెమ్ సెల్ ఇన్స్టిట్యూట్ బోస్టన్ లోని మసాజ్ సెక్స్ జనరల్ హాస్పటల్ తో అనుబంధంగా పనిచేశాడు అలాగే మయో క్లినిక్ లో ఓచేస్టర్ మిన్నీ సూట ప్లంబర్ విసిటింగ్ ప్రొఫెసర్గా మసాచు సెట్స్ మెడికల్ సొసైటీలో జోసెఫ్ గార్ల్యాండ్ లెక్చరర్ గా అలాగే జాన్స్ ఆస్పిన్స్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ లో గౌరవ అతిథి ప్రొఫెసర్ గా కూడా సేవలు అందించాడు ఆయన పరిశోధన ప్రయోగశాల కొలంబియా విశ్వవిద్యాలయం కు చెందిన హెర్బర్ట్ ఈర్వింగ్ సమగ్ర క్యాన్సర్ కేంద్రంలో ఉంది 2025 జనవరిలో ముఖర్జీ కలిపి మాన్స్ ఆల్ అని కృత్రిమ మేదస్సు ఆధారిత ఔషధ అన్వేషణ స్టార్టప్ను ప్రారంభించాడు ఈ సంస్థకు సుమారు 25 మిలియన్ అమెరికన్ డాలర్ల వెంచర్ క్యాపిటల్ విధులు లభించాయి వ్యక్తిగత జీవితం ముఖర్జీ న్యూయార్కు నగరంలో నివసిస్తున్నాడు అతనికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన 20 25 లో కళాకారుని సారాజన్తో విడాకులు తీసుకున్నాడు ఆమె మార్తర్ జీనియస్ గ్రాండ్ విజేతగా అనిల్చింది 2013 బియాన్న లేను యునైటెడ్ స్టేట్స్ కు ప్రతినిధిగా వ్యవహరించింది ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న ముఖర్జీ గారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు, బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

# దేవేంద్ర ఫడ్నవీస్ మహారాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్




**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు జన్మదినము జరుపుకుంటున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు దేవేంద్ర ఫడ్నవిస్ గారికి అభినందనలు శుభాకాంక్షలు దేవేంద్ర గంగాధర్ రావు ఫడ్నవిస్ వీరి జననము 22 జూలై 1970 రోజున ఒక భారతీయ రాజకీయ నాయకుడు అతను నాగపూర్ లో జన్మించాడు 20 24 డిసెంబర్ 5 నుండి మహారాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నాడు అతను గతంలో ఏక్ నాథ్ సెండే ప్రభుత్వంలో అజిత్ పవార్ తో పాటు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు గతంలో 2014 అక్టోబర్ 31 నుండి 2019 నవంబర్ 12 వరకు 2019 నవంబర్ 23 నుండి 2019 నవంబర్ 28 వరకు మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేశాడు 18వ మహారాష్ట్ర ముఖ్యమంత్రి 9వ మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి 22వ ప్రతిపక్ష నాయకుడు మహారాష్ట్ర శాసనసభ భారతీయ జనతా పార్టీ మహారాష్ట్ర అధ్యక్షుడు మహారాష్ట్ర శాసనసభ సభ్యులు నాగపూర్ మేయర్ వ్యక్తిగత వివరాలు 22 జూలై 1970 వయసు 55 సంవత్సరములు నాగపూర్ మహారాష్ట్ర రాష్ట్రం భారతదేశ రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ జీవిత భాగస్వామి అమృత ఫడ్నవిస్ వివాహము 2005 సంతానము ఒక్కరు నివాసం సాగర్ బంగ్లా మలబార్ హిల్ దక్షిణ బొంబాయి మహారాష్ట్ర భారతదేశం కళాశాల నాగపూర్ విశ్వవిద్యాలయం ఫ్రీ యూనివర్సిటీ ఆఫ్ బెర్లిన్ వృత్తి రాజకీయ నాయకుడు 2019 నుండి 2022 వరకు అతను మహారాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా పని చేశాడు అతను 2013 నుండి 2015 వరకు భారతీయ జనతా పార్టీ మహారాష్ట్ర రాష్ట్ర విభాగానికి అధ్యక్షుడిగా ఉన్నాడు అతను 44 సంవత్సరాల వయసులో ముఖ్యమంత్రి అయ్యాడు శరత్ పవర్ తర్వాత మహారాష్ట్ర చరిత్రలో రెండవ అతిపిన్న వయసుకుడిగా నిలిచాడు రాజకీయ నేపథ్యం విద్యార్థి దశలో ఉన్నప్పుడే ఫడ్నవిస్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్లో భారతీయ జనతా పార్టీ విద్యార్థి విభాగం మైన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో చురుకుగా పాల్గొన్నాడు, 21 ఏళ్ల వయసులో నే నాగపూర్ నగరపాలక సంస్థ కార్పొరేటర్ గా ఎన్నికై 1997లో నాగపూర్ మేయర్ పదవి చేపట్టాడు దేశంలో చిన్న వయసులోనే మేయర్ అయిన వాళ్లలో ఫడ్నివీస్ ఒక్కరు ఆ తర్వాత మూడు సార్లు శాసనసభకు ఎన్నిక కావడమే కాకుండా మహారాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్ష పదవిని కూడా నిర్వహించాడు 2014 అక్టోబర్ 31న మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి పొంది మహారాష్ట్ర తొలి భారతీయ జనతా పార్టీ ముఖ్యమంత్రిగా అవతరించారు పురస్కారాలు కామన్వెల్త్ పార్లమెంట్ అసోసియేషన్ ద్వారా 2002 మూడు సంవత్సరానికి గాను ఉత్తమ పార్లమెంట్ సభ్యునిగా పురస్కారం జాతీయ అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో ఉత్తమ ఉపన్యాసకుడిగా పురస్కారం రోటరీ క్లబ్ మోస్ట్ చాలెంజెడ్ యూత్ ప్రాంతీయ పురస్కారం ముకుతూ చంద్ పోనా ద్వారా ప్రధానం చేయబడిన ప్రమోద్ మహాజాన్ ఉత్తమ పార్లమెంట్ సభ్యుని పురస్కారం నాసిక్ లోని పుణవద్ పరివార్ ద్వారా ప్రధానం చేయబడిన రాజ్యోగినేత పురస్కారం హిందూ న్యాయ చట్టంలోని ప్రావీణ్యతకు గాను ప్రధానం చేయబడిన బోస్ బహుమతి , ఈరోజు మహారాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు యువ నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి అట్టడుగు వర్గాల ఆశాకిరణం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల నాయకుడు మురికి వాడల నివసిస్తున్న వివిధ వర్గాల ప్రజానీకానికి పేద బీద ప్రజానీకానికి నిలువ నీడలేని ప్రజానీకానికి పక్కా ఇల్లు నిర్మించి వారికి అండగా నిలుస్తున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ బొంబాయిలో నివసిస్తున్న దావేరి ప్రాంత ప్రజలకు అండగా నిలుస్తూ వారిని అక్కడి నుండి ఖాళీ చేయించి వారికి పక్కా గృహాలు నిర్మిస్తున్న యువ ముఖ్యమంత్రివర్యులకు మరొక్కసారి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ మీరు ఈరోజు జన్మదిన జరుపుకుంటున్న సందర్భంగా మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని అలాగే పేద ప్రజానీకానికి బీద ప్రజానీకానికి అట్టడుగు వర్గాల ప్రజానీకానికి మీ యొక్క ప్రభుత్వంలో మీ యొక్క సారధ్యంలో అందరికీ తగు న్యాయం చేయాలని మీరు చేస్తారని ప్రస్తుతం చేస్తున్నారని మనస్సు పూర్తిగా నమస్సుమాంజలు తెలియజేస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షులు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగ బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం అందరివాడు మీ కర్నాటి

## దాశరథి కృష్ణమాచార్య గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్




**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు స్వర్గస్తులు భాషరతీకృష్ణమాచార్య గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శు భాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కరుణాటి మనోహర్ మహేశ్వరం వీరి యొక్క జననము దాశరథి కృష్ణమాచార్య 22 జూలై 1925 రోజున జన్మించినాడు మరణం , 5 నవంబర్ 1987 రోజున మరణించినాడు ప్రముఖంగా దాశరథి ఒక భారతీయ తెలుగు కవి మరియు రచయిత అభ్యుదయ కవి కళా ప్రపూర్ణ అనే బిరుదులను కలిగి ఉన్నాడు 974లో తిమిరంతో సమరం అంతకారానికి వ్యతిరేకంగా పోరాటం అనే తన కవిత రచనకు సాహిత్య అకాడమీ అవార్డును అందుకున్నాడు దాశరథి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఆస్థాన కవి అనువాదం ఆస్థాన కవిగా కూడా పనిచేశాడు పుట్టింది 22 జూలై 1925 చిన్న గూడూరు గ్రామం మహబూబాబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో మరణించింది, 5 నవంబర్ 1987 అప్పటికి వయసు 62 సంవత్సరములు వృత్తులు కవి రచయిత వీరచైత దీనికి ప్రసిద్ధి చెందింది సాహిత్య అకాడమీ అవార్డు 1974 బాల్యం దాశరథి 1925 జూలై 22న ఒక మధ్యతరగతి వైష్ణవ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినాడు ఆయన స్వగ్రామం చిన్న గూడూరు గ్రామం మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ మండలంలో ఉంది ఆయన సనాతన భావాలు కలిగిన కానీ వివేకంవంతుడైన వైష్ణవ భక్తుడు ఆయన భారతీయ పురాణాలలో మిష్ట తుడైన పండితులు తెలుగు సంస్కృతం తమిళ భాషలలో ప్రావీణ్యం కలవాడు దాశరథి ఖమ్మం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మ్యాట్రిక్యులేషన్ పూర్తి చేసినప్పటికీ హైదరాబాద్ రాజ్యంలో నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలలో పాల్గొనడానికి ఉన్నత విద్యను విడిచిపెట్టారు క్రియాశీలత వామపక్ష ఆంధ్ర మహాసభ ఉద్యమంలో స్వచ్ఛంద కార్యకర్తగా దాశరథి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణలో గ్రామం గ్రామం పర్యటించాడు మహాత్మా గాంధీ మరియు కందుకూరి వీరేశలింగం లచే ప్రభావితుడై ఆయన స్నేహితులతో చాలామంది వామపక్షవాదులు మరియు కమ్యూనిస్టు విప్లవకార్లు కావడంతో ఆయన రాజకీయంగా వామపక్షంలో చేరాడు కవిత్వం దాశరథి విద్యార్థిగా ఉన్నప్పుడే చిన్న వయసులోనే కవిత్వం రాయడం ప్రారంభించాడు కార్ల్ మార్క్స్ కమ్యూనిస్టు భావజాలంతో ప్రభావితమైన ఆయన విప్లవాత్మక కవిత్వం తరచుగా అనగారిన వర్గాలు పేదలు మరియు దోపిడీకి గురైన కార్మికులపై దృష్టి సారించింది నిజాం పాలనలోని పెట్టుబడిదారుల భూస్వామ్య నిరంకుశ సమాజం చివరికి ప్రజాస్వామ్యానికి సమానత్వానికి దారి తీస్తుందని ఆయన విశ్వసించారు 1947లో భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత అనేక స్వాతంత్ర రాజ్యాలు మరియు సంస్థానాలు కొత్తగా ఏర్పడిన భారత యూనియన్ లో చేరాయి ఐటి మీరు ఉస్మాన్ అలీ ఖాన్ నిరంకుశ పాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థానం మాత్రం యూనియన్ లో చేరలేదు మజిలీస్ ఇట్టేహాదుల్ ముస్లిమేన్ పార్టీ పాల్పడిన అకృత్యాలను అదుపు చేయడానికి మీరు ఉస్మాన్ అలీ ఖాన్ చాలా కష్టపడ్డారు ఈ తరుణంలో స్వామి రామానంద తీర్థ నాయకత్వంలోని భారత జాతీయ కాంగ్రెస్ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా చర్యలకు పిలుపునిచ్చింది దీంతో వేలాదిమంది సత్యాగ్రహం శాసన ఉల్లంఘన లో పాల్గొన్నారు అరెస్టు మరియు జైలు శిక్ష 1974లో దాశరథి ఇతర ప్రముఖ నాయకులతో పాటు అరెస్టు చేయబడి వరంగల్ సెంట్రల్ జైలుకు పంపబడ్డాడు ఆ తరువాత ఆయనను నిజామాబాద్ సెంట్రల్ జైలుకు బదిలీ చేయగా అక్కడ ఆయన కవిత్వం రాయడం కొనసాగించాడు విడుదలైన తర్వాత ఆయన విజయవాడకు వెళ్లి తెలంగాణ మరియు నిజాం పాలనకు సంబంధించిన వార్తలు ఖతనాలపై దృష్టి సారించి తెలుగుదేశం అనే దినపత్రికలో నిజాంకు వ్యతిరేకంగా రాశాడు 1948లో భారత యూనియన్ పోలీస్ చర్య ద్వారా హైదరాబాద్ రాష్ట్రాన్ని తన నియంత్రణలోకి తీసుకుంది చెడ్డవారా నిరంకుశ నిజాం పాలనను మరియు రజాకార్లు మజిలీస్ ఇచ్చే హోధులు ముస్లిం ఇన్ పార్టీ జరిపిన హింసను అంతం చేసింది 1956లో హైదరాబాద్ రాష్ట్రంలోని తెలంగాణ ప్రాంతం ఆంధ్ర రాష్ట్రం తో ఈకీకృతం చేయబడింది చివరికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది ఇది జూన్ 2 2014 వరకు ఉనికిలో ఉంది హైదరాబాదులో ప్రజాస్వామ్య కారణ స్థాపించబడిన తర్వాత దాశరథి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో కొద్ది కాలం పని చేశాడు ఆ తరువాత ఆయన హైదరాబాద్ మరియు మద్రాస్ ప్రస్తుతం చెన్నై లోని ఆల్ ఇండియా రేడియోలో ప్రొంపుట రూగ పనిచేసే 1971లో పదవీ విరమణ చేశాడు ఆయన 971 నుండి 1984 వరకు ప్రభుత్వ కవిగా పనిచేశారు మరియు ఆల్ ఇండియా రేడియో దూరదర్శన్ టెలివిజన్లకు ఎమ్మిరేటస్ నిర్మాతగా కూడా సేవలు అందించాడు సాహిత్య రచనలు దాశరథి తన విప్లవ కవిత్వం ద్వారా ఖ్యాతి గడించారు ఆయన తొలి పుస్తకం అగ్ని దార 1947లో ప్రచురితమైంది ఒక విప్లమకారుడిగా ఆయన స్వయంగా అనుభవించిన నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంపై ఈ పుస్తకం దృష్టి సారించింది ఆయన జైలులో ఉన్నప్పుడు అగ్ని ధారలోని కొన్ని భాగాలను రాయడం ప్రారంభించి విడుదలైన తరువాత దానిని పూర్తి చేశాడు ఇతని ఇతర ముఖ్యమైన రచనలు రుద్రవీణ 1950 మహేంద్ర ఉద్యమం పునర్నవం అమృత అభిషేకం కవిత పుష్పకం మరియు గాలి గీతాలు 1961 గాలి గీతాలు ఉర్దూ కవి మీర్జా అసదుల్లా ఖాన్ గాలి కవితలకు తెలుగు అనువాదం అతను అనేక తెలుగు చిత్రాలకు సాహిత్యం కూడా సమకూర్చాడు దాశరథి తన రచనలకు ప్రేరణగా నిజాం గురువుల పాలన అతని పాలనలో ప్రజలు కష్టాలు భారత ప్రజాస్వామ్యం నిజాం రాజస్థానీ విముక్తి చేయడానికి భారత సాయుధ దళాల ప్రవేశం మరియు నిజాం పట్టణంలో పేర్కొన్నారు వ్యక్తిగత జీవితం దాశరథి తమ్ముడు దాశరథి రంగాచార్యులు కూడా నిష్టాతుడైన రచయిత అమెరికాకు చెందిన గాయని శారద ఆకునూరి గీతా రచయిత దాశరథికి నివాళిగా ఒక సంగీత కచేరి నిర్వహించి 20 20 లో హైదరాబాదులో వివి రామారావు రచించిన మడిలో వీణలు అనే పుస్తకాన్ని ప్రచురించారు మరణం దాశరథి 1987 నవంబర్ 5వ తారీఖున 62 ఏళ్ల వయసులో దీర్ఘకాలిక అనారోగ్యం కారణంగా మరణించారు ఆయన తెలుగు సాహిత్యంలో ఒక ప్రముఖ వ్యక్తిగా మరియు తన కవిత్వం ద్వారా సాంఘిక న్యాయ యోధుడిగా నిర్మించబడతాడు ఈరోజు వీరి జయంతి సందర్భంగా మరొక్కసారి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551